విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 133 | ఆదివారం 13. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00



# మహానగరంలో గణేశ్ ఉత్సవాలను నిరంతరం పర్యవేక్షించాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశం
- నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి
- గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించాం
- వసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గణేశ్ ఉత్సవాలు పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , మహమ్మద్ అజారుద్దీన్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , నగర ప్రజా ప్రతి నిధులు, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సి పల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), హైడ్రా కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బండారం బయటపడుతుందని తప్పించుకొని తిరుగుతున్నారు



- ప్రజల ఆస్తుల పరిరక్షణే రెవెన్యూ సంస్కరణల లక్ష్యం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత పాలకులు లక్షలాది ఎకరాలు చెరబట్టారని ఆక్షేపించారు.
- ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా వాళ్ల బండారం బయటపడుతుందని తప్పించుకొని తిరుగుతున్నారు..
- 22ఏ నిషేధిత భూముల అంశంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో పొంగులేటి
- పోరాడి సాధించుకున్న తెలంగాణను గత పాలకులు స్వప్రయోజనాలు
- "పదేళ్లలో కేసీఆర్ కుటుంబం, వాళ్ల బంధువులు మాత్రమే బాగుపడ్డారు.
- రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖను కేసీఆర్ తనవద్దే ఉంచుకున్నారు.
- భూముల అక్రమాలకు పాల్పడ్డారు. భూములు కొల్లగొట్టేందుకే ధరణిని వాడుకున్నారు.
- రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారు.
- దివాళా తీసిన విదేశీ సంస్థకు ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు.
- ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకొని అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.
- పోర్టల్‌లో దొర్లిన తప్పులకు లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగారు.
- వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు'

## రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు: కవిత

హైదరాబాద్ తెలంగాణ వాణి)



సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని రిలీజ్ చేశారు. సీఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందుకంటూ కమల్ హాసన్ లెవల్‌లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గుంపు మేస్త్రీ –గుంటనక్క కుమ్మక్కయారని కవిత ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్‌రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించారని.. దానిపై చర్యలు తీసుకునే దమ్ము ఈ ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ అధికారంలోకి రాకముందు ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించుకొని రియల్టర్లను బెదిరిస్తే.. ఇప్పుడు అధికారంలో ఉండి కుటుంబసభ్యులు, మంత్రి మండలి మిత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు.

## హైదరాబాద్‌ను బ్లా సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లును తెలంగాణ శాసనసభలో చర్చ
- హైదరాబాద్‌లో రవాణా కోసం కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ చేశాం
- హైదరాబాద్ విస్తరణ పెద్దఎత్తున జరుగుతోంది
- రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం
- "మూసీ పునరుజ్జీవం తొలిదశకు రూ.7,345.12 కోట్లతో అనుమతులు ఇచ్చాం.
- 20 టీఎంసీల గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం.
- జీహెచ్ఎంసీని ట్రై కార్పొరేషన్లుగా విభజించుకున్నాం.



## 'బ్రిక్స్' ఎవరికీ వ్యతిరేకం కాదు: మోదీ

- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోన్న సంఘర్షణలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపించాలి
- భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు
- గ్లోబల్ సౌత్ దేశాలు ఇక నుంచి నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదు
- దిల్లీలోని భారత మండపం వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సు
- ఏఐ, సైబర్ స్పేస్, బయోటెక్నాలజీ రంగాల్లో సభ్యదేశాలు పరస్పరం సహకరించుకోవాలి
- అంతర్జాతీయ స్థాయిలో బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు పొందింది
- ఐరోపా దేశాలను మేం బెదిరించట్లేదు: పుతిన్
- ప్రజలకు మనం భరోసా కల్పించాలి. కష్టాల్లో ఉన్నప్పుడు ఉమ్మడి బాధ్యత తీసుకుందాం.
- ప్రస్తుతం ప్రపంచ పాలనా నిర్మాణం ఓ పిరమిడ్‌లా కనిపిస్తోంది.
- అధికారం, నిర్ణయాలు తీసుకోవడం అనేది శిఖర భాగంలో కేంద్రీకృతమై ఉండగా..
- దిగువన ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితం అవుతున్నాయి.
- ఆ నిర్ణయాలను రూపొందించడంలో వీటి పాత్ర పెద్దగా ఉండటం లేదు.
- ప్రపంచ సంక్షోభాలలో ముందువరుసలో ఉన్న గ్లోబల్ సౌత్..
- నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మాత్రం వెనకబడి ఉంది.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోన్న సంఘర్షణలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇక నుంచి నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. ప్రపంచానికి నియమాలు నిర్దేశించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. దిల్లీలోని భారత మండపం వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో ప్రారంభోప న్యాసం చేసిన ఆయన . ఏఐ, సైబర్ స్పేస్, బయోటెక్నాలజీ రంగాల్లో సభ్యదేశాలు పరస్పరం సహకరించు కోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని, అయినప్పటికీ ఇది ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదన్నారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు అమెరికాతోపాటు పాశ్చాత్య దేశాలకు ఓ సందేశంగా నిపుణులు భావిస్తున్నారు. "బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ప్రజలకు మనం భరోసా కల్పించాలి. కష్టాల్లో ఉన్నప్పుడు ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. ప్రస్తుతం ప్రపంచ పాలనా నిర్మాణం ఓ పిరమిడ్‌లా కనిపిస్తోంది. అధికారం, నిర్ణయాలు తీసుకోవడం అనేది శిఖర భాగంలో కేంద్రీకృతమై ఉండగా.. దిగువన ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితం అవుతున్నాయి. ఆ నిర్ణయాలను రూపొందించడంలో వీటి పాత్ర పెద్దగా ఉండటం లేదు. ప్రపంచ సంక్షోభాలలో ముందువరుసలో ఉన్న గ్లోబల్ సౌత్.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మాత్రం వెనకబడి ఉంది. ఇకపై ప్రతి సభ్య దేశం భాగస్వామిగా మారి.. గళం వినిపించాలి. ఇందుకోసం చేసే ప్రతి ప్రయత్నం మానవాభివృద్ధి కోసమే ఉండాలి. వచ్చే సదస్సు నాటికి కొత్త సంస్కరణలతో సిద్ధం కావాలి. మరోవైపు ఐరాస భద్రతామండలిలో సంస్కరణలు చేపట్టాలి.



## తెలంగాణ భవన్‌లో'మాక్ అసెంబ్లీ..

శాసనసభ సమావేశాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఏకపక్షంగా సస్పెండ్ చేయడాన్ని, అసెంబ్లీ వద్ద మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారత్ రాష్ట్ర సమితి వినూత్నంగా 'మాక్ అసెంబ్లీ' నిర్వహిస్తోంది. ప్రజా సమస్యలపై శాసనసభలో గళమెత్తే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపిస్తూ నిర్వహించనున్న ఈ ప్రజా వేదికలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్ రావుతో పాటు సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈ వేదికను ప్రధాన అస్త్రంగా మార్చుకోవాలని గులాబీ దళం నిర్ణయించింది. ఈ మాక్ అసెంబ్లీ నిర్వహణ కోసం ప్రత్యేక పాత్రలను కూడా కేటాయించారు. సభా వ్యవహారాలను నడిపించే స్పీకర్‌గా మాణిక్యరావు వ్యవహరించనుండగా, ముఖ్యమంత్రిగా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యవహరించనున్నారు. .

## సుద్దాల అశోక్ తేజకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం

తెలుగు భాషా సంరక్షణ సంఘం–తెలంగాణ సాహితీ సంస్థ ఏటా ప్రదానం చేస్తున్న రాష్ట్ర స్థాయి బుర్ర నర్సమ్మ–లింగారెడ్డి స్మారక 'తెలంగాణ తెలుగు తేజం' పేరుతో ఇచ్చే సాహిత్య పురస్కారం–2026కు ప్రముఖ కవి, జాతీయ సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఎంపికయ్యారు. ఈ మేరకు పురస్కార కమిటీ ఛైర్మన్, అవార్డు వ్యవస్థాపకుడు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవం ఈ నెల 22న కరీంనగర్ పట్టణంలో నిర్వహించనున్నట్లు వివరించారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టి బిడ్డలు చేసిన అమూల్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జూన్ నాటికి ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్ పూర్తి



హైదరాబాద్ తెలంగాణ వాణి) : హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల వాహనదారులకు ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసి, 2027 జూన్ నాటికి ఫ్లైఓవర్‌ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఉప్పల్--నారపల్లి మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు వరంగల్ వైపు వెళ్లే వాహనాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు మిగతా 2లో..

## మోడీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

- 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి
- అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడి



హైదరాబాద్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో..

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**వనపర్తి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వినాయక చవితి, దేవీ నవరాత్రులను ప్రజలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ కోరారు. మండపాల వద్ద విద్యుత్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలకు దారి వదలాలని సూచించారు. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బంది కలగకుండా డీజే, సౌండ్ బాక్సుల శబ్దాన్ని నియంత్రించాలని నిర్వాహకులను కోరారు. ఉత్సవాల సందర్భంగా యువతకు మున్సిపల్, విద్యుత్, పోలీసు సిబ్బంది సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా





**వనపర్తి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ నాచహల్లి, కృష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాల రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ధర్నా చేపట్టారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డీఈతో మాట్లాడాలని రైతులు పట్టుబట్టడంతో ఏఈ ఫోన్‌లో డీఈతో మాట్లాడించారు. ప్రభుత్వం చెబుతున్న నిరంతర విద్యుత్ సరఫరా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని రైతులు ఆరోపించారు. పంటలు ఎండిపోకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య,మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ యూనివర్సిటీలో ప్రమాదం.. కార్మికుడు మృతి



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 12 తెలంగాణ వాణి ప్రతినిధి**
హసన్‌పర్తి పరిధిలోని ఎస్సార్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. ఇనుప రాడ్ తలకు గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడిన జార్ఖండ్‌కు చెందిన కార్మికుడు పప్పు కుమార్ (31) చికిత్స పొందుతూ మృతి చెందాడు.జార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లా బాలుగాడి గ్రామానికి చెందిన పప్పు కుమార్ తన సోదరుడు గుడ్డు భయ్యా,మేస్త్రీ ప్రదీప్‌తో కలిసి నిర్మాణ పనుల్లో రాడ్ బెండింగ్ చేస్తుండగా ఈ నెల 9న ప్రమాదం జరిగింది.భవనం నాలుగో అంతస్తు నుంచి జారిపడిన ఇనుప రాడ్ పప్పు కుమార్ తలకు బలంగా తగిలింది.తొలుత ఎంజీఎం ఆస్పత్రికి, అనంతరం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు.మృతుడి సోదరుడు గుడ్డు భయ్యా శనివారం హసన్‌పర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ తెలిపారు.

## తెల్లాపూర్--బీహెచ్‌ఈఎల్ ట్రాఫిక్‌కు చెక్



**తెల్లాపూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెల్లాపూర్--బీహెచ్‌ఈఎల్, కొల్లూరు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయిబాబా గుడి సమీపంలో రూ.21 కోట్లతో 7.5 మీటర్ల వెడల్పుతో నూతన రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మించనున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందన్నారు. తెల్లాపూర్ రైల్వే స్టేషన్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పనులు ఈ నెలాఖరులో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొల్లూరు ఎగ్జిట్--2 వద్ద డిసెంబర్ 31లోగా సర్వీస్ రోడ్డు పూర్తి చేయడంతో పాటు, పటాన్‌చెరు ఎగ్జిట్--3 నుంచి బొల్లారం ఎగ్జిట్--4 వరకు సర్వీస్ రోడ్డు పనులను దసరా నాటికి ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## సమ్మె నోటీసు నుంచి అగ్రిమెంట్ల వరకు ఏఐటీయూసీ విజయఢంకా




**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ చేపట్టిన పోరాటాల ఫలితంగా యాజమాన్యంతో 23 కీలక డిమాండ్లపై అగ్రిమెంట్లు సాధించామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య తెలిపారు. శుక్రవారం శేషగిరిభవన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్ను యాజమాన్యం భరించడం, సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, మెడికల్ బోర్డు నిర్వహణ, డిపెండెంట్ ఉద్యోగాల పరిష్కారం, ఖాళీల భర్తీ, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్యం, సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో పాటు పలు డిమాండ్లపై అంగీకారం కుదిరిందన్నారు. అగ్రిమెంట్లు క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలయ్యే వరకు ఏఐటీయూసీ పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు రమణమూర్తి, జక్కుల గట్టయ్య, సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, కత్తెర్ల రాములు, భీమయ్య, సహాయ కార్యదర్శులు రాము, సూర్యప్రకాశ్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇన్‌చార్జి ఎర్రగాని కృష్ణయ్య, ఆఫీస్ బేరర్లు, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల పిట్ సెక్రటరీలు, వివిధ కమిటీల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి- భాషిపాక రాములు



**నాంపల్లి:సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ పాత ఊరు ఇండ్ల స్థలాలను గ్రామకంఠం భూమిని దౌర్జన్యంగా యజమానులకు తెలియకుండా పట్టా చేసుకున్న తుమ్మలపల్లి రాజవర్ధన్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని, అలాగే పట్టా చేసిన రెవెన్యూ సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానిక గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సుజాత దేవి, భర్త లోహిత్ రెడ్డి వద్ద ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొని 30 సంవత్సరాలు ఇక్కడే నివసించామని. అసౌకర్యాల కారణంగా మెయిన్ రోడ్డు స్టేజి వద్దకు వెళ్లడం జరిగిందని. అయితే ఖాళీగా ఉన్న పాత ఊరు గ్రామ కంఠం ఇండ్ల స్థలాలను యజమానులకు తెలియకుండా దౌర్జన్యంగా పట్టా చేసుకొని ఇండ్లను జెసిబి తో కూల్చివేసి కంచా వేయాలని చూస్తున్నాడు. కావున వారిపై తగు చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీసు ముందు న్యాయపోరాటం చేస్తామని గ్రామస్తులు అన్నారు.బాధితులు బాసిపాక రాములు, బుడియాపాక లక్ష్మయ్య, ఆడపల్లి జయమ్మ, పిల్లి లక్ష్మమ్మ, ఎరుకల ఆంజనేయులు, కలకొండ లక్ష్మయ్య, బుడియాపాక వెంకటయ్య, అబ్బనబోయిన లక్ష్మమ్మ, పల్లపు శోభన్ బాబు, హరికృష్ణ, మద్దిమడుగు మల్లయ్య, అబ్బనబోయిన మల్లమ్మ, ఎడమ మల్లేష్, యాదయ్య ,సైదులు, రమేష్ ,వంశి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘాల కాలపరిమితి ముగిసింది

**అన్ని యూనియన్లకు సమాన హోదా ఇవ్వాలి o టీబీజీకేఎస్**



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి)**
సింగరేణిలో గుర్తింపు సంఘాల కాలపరిమితి ముగిసినందున ఎన్నికలు జరిగే వరకు అన్ని యూనియన్లకు సమాన హోదా కల్పించాలని కోరుతూ టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో జీఎం సీహెచ్ వెంకటరమణకు మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో 2023 డిసెంబర్ 27న సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగాయని తెలిపారు. అయితే గుర్తింపు పత్రాలు 2024 సెప్టెంబర్ 9న అందాయని, ఆ లెక్కన కూడా 2026 సెప్టెంబర్ 8 తో రెండేళ్ల కాలపరిమితి ముగిసిందని తెలిపారు. వెంటనే కొత్త ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణపై టీబీజీకేఎస్ వేసిన పిటిషన్ హైకోర్టులో 22వ తేదీకి వాయిదా పడిందన్నారు. సింగరేణి సంస్థలో ప్రజాస్వామ్యయుతమైన, పారదర్శకమైన ప్రాతినిధ్య వ్యవస్థను కొనసాగించే ప్రయోజనార్థం, వీలైనంత త్వరగా కొత్తగా కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, జీకే సంపత్ కుమార్, దివ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గణపతి విగ్రహం స్టేడియం గ్రౌండ్‌కు చేరాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది యెర్రా కామేష్ కోరారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న జరిగే గణేష్ శోభాయాత్రకు ముందు జిల్లా కేంద్రం, పరిసర ప్రాంతాల్లోని అన్ని విగ్రహాలు ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌కు చేరుకునేలా ఉత్సవ కమిటీలు ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. స్టేడియం నుంచి మధ్యాహ్నం ఒంటిగంటకు శోభాయాత్ర ప్రారంభించేలా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు బెల్ట్ షాపులు మూసివేయాలని, డీజేలు, అధిక శబ్దాలకు దూరంగా సాంప్రదాయ వాయిద్యాలతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఏ.లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి దారా రమేష్,వందనపు శ్రీధర్,అకిరెడ్డి మహేష్,మెరుగు చింటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో గణేష్ మండపాల విద్యుత్ భద్రతా గోడపత్రిక ఆవిష్కరణ



**వైరా, సెప్టెంబర్ 13 (తెలంగాణ వాణి):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద పాటించాల్సిన విద్యుత్ భద్రతా చర్యలపై రూపొందించిన గోడపత్రికను శనివారం ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆవిష్కరించారు. వైరా డివిజన్, సబ్‌డివిజన్, సెక్షన్ పరిధిలోని మండపాల నిర్వాహకులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ఈ పోస్టర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మండపాల్లో నాణ్యమైన వైరింగ్ వినియోగించాలని, అనధికారిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోకూడదని, విద్యుత్ లైన్లకు సురక్షిత దూరంలో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవరెడ్డి మృతి దురదృష్టకరం



**తల్లాడ, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
కేశవరెడ్డి అకాల మృతి దురదృష్టకరమని రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం తల్లాడలో నిర్వహించిన కేశవరెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేశవరెడ్డి అందరితో సౌమ్యంగా, ఆప్యాయంగా ఉండేవారని, ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు పరిచయస్తులకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై వివాదం.. ఎంఈఓ ఆవేదన



**కల్లూరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి)**
వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో యూటీఎఫ్ నాయకులు తనపై ఒత్తిడి తెచ్చి, దురుసుగా వ్యవహరించారని కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ ఆరోపించారు. శుక్రవారం కల్లూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకే వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియ చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు నలుగురు మాత్రమే రావాలని కోరినప్పటికీ సుమారు 20 మంది ఉపాధ్యాయ నాయకులు వచ్చి తనతో గట్టిగా మాట్లాడటంతో ఇబ్బందికి గురయ్యానని తెలిపారు.

**ఆత్మరక్షణ కోసమే ఫోన్‌లో రికార్డింగ్**
పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆత్మరక్షణ కోసం సెల్‌ఫోన్‌లో సంభాషణను రికార్డు చేయడం ప్రారంభించానని ఎంఈఓ తెలిపారు. అయితే తన ఫోన్‌ను లాక్కొని రికార్డింగ్‌ను వారి ఫోన్లకు పంపించుకుని, అనంతరం తన ఫోన్‌లోని రికార్డింగ్‌ను తొలగించారని ఆమె ఆరోపించారు. పాఠశాలల్లో బోధనా సమయం కొనసాగుతున్న సమయంలో వివాదానికి దిగడం వల్ల విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై అభ్యంతరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు సమన్వయంతో వ్యవహరించాలని పద్మ కోరారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడి



**దేవరకొండ, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ తెలిపారు. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో కటకం ప్రవీణ్, ఎయిర్‌టెల్ మహేందర్ తదితరులు ఉన్నారని తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయక ప్రతిమలు, మారేడు మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ (పి.పి.) జి. దేవేందర్ సుమారు 1,000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. జీఎం (ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్రీ) బి. సైదులు మాట్లాడుతూ పచ్చదనం, జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా ప్రతిమలతో పాటు మారేడు మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. "భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ -- సుస్థిర భవిష్యత్తు వైపు అడుగు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (పి.పి) జి.దేవేందర్, జిఎం (ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్రీ) బి.సైదులు, జిఎం (ఎక్స్ప్లొరేషన్) పంకజ్ కుల్ శ్రేష్ఠ జిఎం (సర్వే) ఎన్.రాఘవేంద్ర రావు, జిఎం (ఎస్టేట్స్) జి.ఎస్.గోపాల రాజు, జిఎం (ఐడపిఎం) ఎం.వి.నరసింహా రావు, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో మట్టి వినాయకుల పంపిణీ



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, రసాయన రంగులు లేని మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎంతో పాటు ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ ఓ టు జిఎం ఎం. గోవింద రావు , ఇతర విబాగల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయంలో పనిచేయు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడాలి




**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్మించాలని కొత్తగూడెం మేయర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మూడ్ గణేష్, రాష్ట్ర సమితి సభ్యుడు సలిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ ఆధ్వర్యంలో మేదరబస్తీలో నిర్వహించిన పోరాట వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వేలాది మంది చేసిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను సహించబోమని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, సపోర్ట్ రవి, ధనరాజ్, అజయ్, సురేష్, హైమద్, రాజా, కళ్యాణ్, రాజు, రాము, కైసర్, విక్కీ బాయ్స్ యూత్ పాల్గొన్నారు.

## నియమాలకు అనుగుణంగా చతుర్థి వేడుకలు జరుపుకోవాలి



**మందమర్రి సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి)**

గణేష్ చతుర్థి వేడుకలను శాంతియుతంగా, పోలీసు శాఖ నిబంధనలకు కట్టుబడి జరుపుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ నిర్వాహకులకు సూచించారు.మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ రమేష్ మాట్లాడుతూ మండప నిర్మాణం, మైక్ సెట్లు,విగ్రహ స్థాపన కోసం స్థానిక పోలీస్, సంబంధిత అధికారుల నుండి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్త వహించాలని,ప్రతి మండపంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేడుకల్లో నిమజ్జన ఊరేగింపుల్లో డిజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని,మద్యం సేవించి గొడవలకు దిగినా, మత సామరస్యానికి భంగం కలిగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ సమావేశం లోఎస్సై నరేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

## చిన్న వ్యాపారులను వేధించొద్దు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు, దుకాణదారులను వేధించకుండా, వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడుతూ దశాబ్దాల క్రితం రూపొందించిన కాలం చెల్లిన నిబంధనలను సమీక్షించాలని, చిన్న తప్పులకు వెంటనే కేసులు నమోదు చేయకుండా ముందుగా నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారుల తీరుతో కోర్టుల్లో కేసుల భారం పెరుగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజన యువతకు స్వయం ఉపాధి కోసం బ్యాంకులు ఆస్తుల హామీ పేరుతో ఇబ్బందులు పెట్టకుండా రుణాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గణపతి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ప్రతి గణపతి మండపాన్ని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసి జియో ట్యాగింగ్ చేయాలని, నిర్వాహకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాపన, నిమజ్జనం రోజుల్లో డీజేలు, టపాకాయలు, స్మోక్ బాంబులు, పేపర్ చల్లే యంత్రాలకు అనుమతి లేదన్నారు. సోషల్ మీడియాలో వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండి, గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్, మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు (ఓఎస్డీ), ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, ఎం. వెంకట నర్సయ్య, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్, డీసీఆర్బీ అధికారులు, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆభరణాల చోరీ కేసులో నిందితుడి అరెస్ట్




**గుడిహత్నూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మహంకాళి గల్లీలో ఇంటి తాళాలు పగులగొట్టి రూ. 85,600 విలువైన బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎల్. శ్రీకాంత్ తెలిపారు. సెప్టెంబర్ 9న బాధితురాలు దుర్వ రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్లూస్ టీం, ఫింగర్‌ప్రింట్ బ్యూరో సహకారంతో దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. సాంకేతిక, క్షేత్రస్థాయి ఆధారాలతో నిందితుడిని గుర్తించి చోరీకి గురైన ఆభరణాలను 100 శాతం రికవరీ చేసినట్లు తెలిపారు. చోరీ సొత్తును కొనుగోలు చేసిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఇళ్లకు నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కువ సమయం ఇంటికి దూరంగా ఉండాల్సి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నేడు రవీందర్ సంతాప సభ



**మందమర్రి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జంగిలి రవీందర్ మృతికి సంతాపంగా నేడు స్థానిక కమ్యూనిటీ హాల్‌లో సంతాప సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు బండారి సూరిబాబు, ఎం.డి. అబ్బాస్, మేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రవీందర్ కీలక పాత్ర పోషించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అభిమానులు, కార్యకర్తలు, సన్నిహితులు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలు నిర్వహించాలి

**నిజామాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



గణపతి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. శ్రీ ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండో రోజు నగరంలోని మార్వాడిగల్లిలో గణేష్ మండపాల నిర్వాహకులకు సహకారం అందించారు. గత ఏడాది 725 మండపాలకు సహకారం అందించామని, ఈ ఏడాది సుమారు 800 మండపాలకు సహకారం అందిస్తామని తెలిపారు. గణపతి ఉత్సవాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి మండపం వద్ద బాలగంగాధర్ తిలక్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు కిసాన్ షాపింగ్ మాల్ వద్ద మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## అంతర్గాం సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా ముక్కెర రాజా మౌళి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



అంతర్గాం మండల సర్పంచుల ఫోరమ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని సర్పంచుల సమావేశంలో మద్దిర్యాల సర్పంచ్ ముక్కెర రాజా మౌళిని అధ్యక్షుడిగా, గాదె స్రవంతి--సుధాకర్‌ను ఉపాధ్యక్షురాలిగా, గుంట బాపును జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. గ్రామాల అభివృద్ధి, పంచాయతీల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సర్పంచులకు రాజా మౌళి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండలంలోని పలువురు సర్పంచులు అంగోతు రవి, నాయక్, గద్దల విమల, రాజయ్య, జూపాక, స్వప్న శ్రీనివాస్, కొలిపాక చంద్రారెడ్డి, దార వేణి.జ్యోతి, పరమేష్, కాంగ్రెస్ నాయకులు మగ్గిడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు వారాల్లో 1,784 డ్రంక్ డ్రైవ్ కేసులు

**నిజామాబాద్ క్రైం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 1,784 కేసులు నమోదైనట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. వీరిలో 124 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించగా, మిగిలిన కేసుల్లో రూ. 1.45 కోట్లకు పైగా జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు డ్రంక్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు మద్యం సేవించి వాహనం నడిపితే వారితో పాటు వాహన యజమానిపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





## ఎలిగేడులో నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

: ఎలిగేడు మండలంలో నూతన వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రత్యేక సిఫారసుతో వ్యవసాయ శాఖ జీఓ నంబర్ 570 ద్వారా మార్కెట్ పాలకవర్గాన్ని నియమించింది. చైర్మన్‌గా పొత్యాల రమేష్, వైస్ చైర్మన్‌గా కోరుకంటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. పలువురు డైరెక్టర్లను కూడా నియమించారు. నూతన మార్కెట్‌తో ఎలిగేడు మండలంతో పాటు పరిసర గ్రామాల రైతులకు పంట ఉత్పత్తుల విక్రయాలు సులభతరం కానున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఖ

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**నిజామాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావంణంలో నిర్వహించాలని ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్ సూచించారు. శనివారం రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాటాడుతూ శాంతిభద్రతలు, ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, ఆదేశాలు నిర్వాహకులకు ఇచ్చారు. ఈ సమన్వయ సమావేశంలో టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ, రెండవ టౌన్ ఎస్ఐ యాదగిరి, నగర మేయర్ కె. ఉమారాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్న మల్లికార్జున స్వామి జన్మదిన వేడుకలు



**రాయికోడ్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామ శివారులోని చెన్న మల్లికార్జున ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి చెన్న మల్లికార్జున స్వామి 49వ జన్మదిన వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాదపూజ, తులాభారం, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామి భక్తులకు ప్రవచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, సీఐ హన్మంతు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మహంకాళి, రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, ప్రవీణ్ పటేల్, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జానపద కళాకారులకు ప్రభుత్వం తీపి కబురు

జానపద కళాకారుల సేవల వినియోగించుకునే యోచనలో ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారుల నైపుణ్యాలు పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పర్యాటక కేంద్రాల్లో వేదికలు ఏర్పాటు చేసి కళాకారులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇవాళ శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకలకు బదులిచ్చిన మంత్రి.. పర్యాటకులకు వినోదం కల్పించేందుకు కళారూపాల ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా సీఎం చేతుల మీదుగా ప్రభాత భేరీ కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. 8500 మంది కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని కళాకారులకు రూ. 3500 చొప్పున పింఛన్ ఇస్తున్నామన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

వినాయక చవితిని పురస్కరించుకుని 50వ డివిజన్‌లో కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్ మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలతో జలవనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా మట్టి వినాయకులను పూజించి పర్యావరణహితంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పట్టణ ఎస్ఐ జె. శ్రీధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసినా, అధిక శబ్దంతో నిర్వహించినా సంబంధిత నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయాలి




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (SIR) ప్రక్రియను వేగవంతం చేసి, రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించి పెండింగ్ నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారంపై ఆరా తీశారు. ఆదిలాబాద్ అర్బన్‌లో సుమారు 26 వేల నోటీసులు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు 600 హియరింగ్‌లు మాత్రమే పూర్తవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నవంబర్ 5లోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు రోజుకు కనీసం 900 నోటీసులు, దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, ఫారాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్హులందరి పేర్లు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు నిబంధనల ప్రకారం తొలగించేలా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతోనే పల్లెల అభివృద్ధి సాధ్యం



**బోథ్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నామని బజార్హత్నూర్ మండలంలోని గిరిజాయి, భూతాయి కే, ధర్మపురి సర్పంచులు తెలిపారు. మాజీ ఎంపీ సోయం బాపురావు ఆధ్వర్యంలో సర్పంచులు పెందూర్ అరవింద్, మడావి జైతు, ఆర్క యాదవరావుతో పాటు సీనియర్ నాయకుడు కుమ్ర మారుతి కాంగ్రెస్‌లో చేరగా, బాపురావు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే గిరిజన గ్రామాలకు రహదారులు, ఇందిరమ్మ ఇళ్లు, పోడు భూములకు పట్టాలు అందుతున్నాయన్నారు. మూడు గ్రామాల సర్పంచుల చేరికతో పార్టీ మరింత బలోపేతమై, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బజార్హత్నూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,అందుర్ గ్రామ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ మొహమ్మద్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఆడే గజేందర్



**బోథ్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. పోచ్చెరలో శ్రీకాంత్‌రెడ్డి తల్లి, ధన్నూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చాకలి అడేళ్లు తండ్రి బాపు, కాంగ్రెస్ కార్యకర్త చిట్యాల రాజు తల్లి అడెల్ల మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని గజేందర్ తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
వినాయక చవితిని పురస్కరించుకుని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తాం




**కరీంనగర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో జిల్లాలో ఐక్య ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని ముకుంద్‌లాల్ మిశ్రా భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మికులు, కర్షకులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఏచూరి చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం, మత సామరస్యం, సమాన హక్కుల కోసం ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి. రాజేశం, డి. నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో దేశభక్తి.. సేవాభావం పెంపొందాలి



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో 'మై భారత్' సహకారంతో యువత సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అకడమిక్ డీన్ డాక్టర్ హరీష్ రావెల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'మై భారత్' ప్రతినిధులు యువత సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సుమారు 500 మంది విద్యార్థులు 'మై భారత్' పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్‌లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ఓ. మధు, పి. అనిల్, మీడియా ఇన్‌ఛార్జి గొంటి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వినాయక చవితిని పురస్కరించుకుని తిమ్మాపూర్ మండలంలోని ఎంజెపి బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు)లో పర్యావరణహిత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు స్వయంగా తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సారిత మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగుల విగ్రహాల వల్ల జలవనరులు, పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అధికారులు ఈ. శ్వేత, ఎం. విజయలక్ష్మి సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## తెలంగాణ స్టేజ్-2లో సైట్ లెవలింగ్ పనులకు శ్రీకారం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
3ఐ800 మెగావాట్ల సామర్థ్యంతో చేపడుతున్న తెలంగాణ స్టేజ్-2 విద్యుత్ ప్రాజెక్టులో ప్రధాన ప్లాంట్ నిర్మాణానికి సైట్ లెవలింగ్ పనులను శనివారం ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. ప్రాజెక్టు బీటీజీ (బాయిలర్, టర్బైన్, జనరేటర్) ప్యాకేజీని బీహెచ్‌ఈఎల్‌కు కేటాయించిన నేపథ్యంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్‌అండ్‌టీ) సి.కె. సమంతతో పాటు ఎన్‌టీపీసీ, బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సైట్ లెవలింగ్ ప్రారంభంతో ప్రాజెక్టు నిర్మాణంలో మరో కీలక దశకు చేరుకున్నామని అధికారులు తెలిపారు.




## ఘనంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడి జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి విలేఖరి):**
చిగురుమామిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ సన్నిల వెంకటేశం, ఉప సర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, యూత్ నాయకులు తాటికొండ సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బండారుపల్లి చంద్రం, కాశ బోయిన రాజు



,తాళ్లపల్లి అరవింద్, జిల్లాల సదయ్య ,బెజ్జంకి సంపత్ కుమార్, చిట్యాల సంపత్ కుమార్ ,బెజ్జంకి శంకర్, నిలుగొండ దశరథం ,వేల్పుల లింగమూర్తి ,పోటు సుధీర్ రెడ్డి, కాశరాజు, ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ,పాల్గొన్నారు.

## చిగురుమామిడి పీఏసీఎస్ చైర్మన్‌గా చిట్టుమల్ల రవీందర్ బాధ్యతలు

**చిగురుమామిడి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి విలేఖరి):**
చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా చిట్టుమల్ల రవీందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రవీందర్‌తో పాటు 12 మంది నూతన డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతపుల నరేందర్,అల్లెపు సంపత్, ఆల్వాల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బడుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గుళ్ళ రాజు, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణు, ఎనగందుల లక్ష్మణ్, మాచమల్ల రమణయ్య, బోయిని



నరేష్,గట్టు ప్రశాంత్, సోషల్ మీడియా మండల కన్వీనర్ జిల్లేల రమేష్, పోతర్ల శివాంజనేయులు, గంగిపెల్లి సురేష్, ఎలగందుల శివకుమార్ తోపాటు పలువురు సహకార సంఘ ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన 29వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి :సెప్టెంబర్ 12(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు 29వ డివిజన్ లింగాపూర్‌లో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని, రవి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు వనమహోత్సవ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ వార్డ్ ఆఫీసర్ సిద్ధ. రాజేంద్రప్రసాద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వేముల లావణ్య, ఆర్పీలు గంగారపు వనజ, సిరిపురం భారతి, మోతుకూరి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## రాజీమార్గమే రాజ మార్గంన్యాయమూర్తి హిమబిందు

**సంగారెడ్డి: నారాయణఖేడ్, సెప్టెంబర్ 12(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం హిమబిందు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేసులను కక్షిదారుల పరస్పర అంగీకారంతో రాజీమార్గంలో పరిష్కరించారు. మొత్తం 574 కేసులు రాజీ ద్వారా పరిష్కారమైనట్లు జడ్జి ఎం. హిమబిందు తెలిపారు. కేసుల పరిష్కారానికి కక్షిదారులు పరస్పర అవగాహనతో ముందుకు రావాలని, సమయం, ఖర్చు ఆదా చేసుకుని త్వరితగతిన న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా, త్వరగా న్యాయం అందించాలనే ఉద్దేశంతో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సబ్ డివిజన్ ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల తయారీలో విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పాలకుర్తి మండలంలోని యూనివర్సల్ ఐఐటీ/నీట్ ఫౌండేషన్ హైస్కూల్‌లో మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో కలిగే పర్యావరణ, నీటి కాలుష్యాన్ని వివరిస్తూ మట్టి గణపతులను పూజించాలని అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టితో గణపతిని తయారు చేసిన ఆల్ఫా మోడల్ స్కూల్ విద్యార్థులు



**డిండి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డిండి మండల కేంద్రంలోని ఆల్ఫా మోడల్ పాఠశాలలో విద్యార్థులు మట్టితో గణేష్ విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో విద్యార్థులు మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ పరికరాలు, డీజే బాక్సుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మట్టి విగ్రహాల తయారీ ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, లింగమయ్య, సినీ, భార్గవి, మహర్జన, సంధ్య, రేణుక తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీకి చైర్మన్ దిలీప్ శుభాకాంక్షలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి**
): జమ్మికుంట పట్టణ పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా చొల్లేటి శ్యామ్, ఉపాధ్యక్షుడిగా పొడేటి మొగిలి, గౌరవ అధ్యక్షుడిగా జక్కె రవీందర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పెయింటర్లు, నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అర్హులైన కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లేబర్, హెల్త్ కార్డులు అందేలా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జక్కె ప్రభాకర్, చరణ్, నర్సయ్య, యాదగిరి, జమీర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి విలువైన ప్లేట్‌లెట్ మిషన్ మూలనపడటం దారుణం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రూ.కోటి విలువైన ప్లేట్‌లెట్ మిషన్‌ను వినియోగంలోకి తీసుకురాకుండా మూలన పడేయడం దారుణమని రామగుండం 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డెంగ్యూ, జ్వరాలతో వచ్చే పేద రోగులు ప్లేట్‌లెట్ పరీక్షల కోసం మంచిర్యాలకు వెళ్లి ప్రైవేట్ కేంద్రాల్లో రూ.1,200 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ఆసుపత్రిలో ఉన్న పరికరాన్ని వెంటనే అందుబాటులోకి తెచ్చి ఉచిత సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సమస్యను పరిష్కరి ంచాలని కోరారు. త్వరగా చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి




**కరీంనగర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి అవెలి దామోదర్ రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు నిరసన తెలిపిన ప్రాంతాన్ని పసుపు నీటితో శుద్ధి చేయడాన్ని ఖండిస్తూ, ఇది అంటరానితనాన్ని ప్రోత్సహించే చర్యగా అభివర్ణించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, ఎం.డి. తాజుద్దీన్, బానోతు శ్రావణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేయాలి



**శంకరపట్నం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆయన జన్మదినం సందర్భంగా బీజేపీ నిర్వహించనున్న సేవా సంకల్ప్ అభియాన్‌లోని 9 సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు కనమల్ల గణపతి పిలుపునిచ్చారు. శంకరపట్నం లోని లక్ష్మీప్రసన్న గార్డెన్‌లో మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో జరిగిన మండల కార్యశాలలో ఆయన మాట్లాడారు. మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య తదితర నాయకులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గాయత్రి విద్యానికేతన్‌లో మట్టి గణపతి విగ్రహాల తయారీ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
వినాయక చవితిని పురస్కరించుకుని గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులకు రెండు రోజులపాటు మట్టి గణపతి విగ్రహాల తయారీపై శిక్షణ ఇచ్చారు. కూనారం గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు సుమారు 100 మట్టి గణపతి విగ్రహాలను స్వయంగా తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను పూజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. తయారు చేసిన విగ్రహాలను తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు

### బీజేపీ నేత ఆవుల తిరుపతి యాదవ్



**వీణవంక, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



అర్ధరాత్రి వేళ ముందస్తు అరెస్టులతో విద్యార్థులు, ప్రజల గొంతులను నొక్కాలని చూస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని బీజేపీ నాయకుడు ఆవుల తిరుపతి యాదవ్ హెచ్చరించారు. వీణవంక పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులను ఆయన ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోలేరన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రభు త్వం అణచివేత ధోరణిని విడనాడి ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద కళాకారుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్

**హుస్నాబాద్, సెప్టెంబర్ 11 (తెలంగాణ వాణి):**



నిరుపేద శిల్పకళాకారుడు ఎల్లుపెల్లి బుచ్చిరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ కోరారు. హుస్నాబాద్ పట్టణం 9వ వార్డుకు చెందిన బుచ్చిరాజు చిత్రాలు, శిల్పాలు తయారు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని తెలిపారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని పేర్కొన్నారు. బుచ్చిరాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మల్లేశ్, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## ప్రబోధ చంద్రోదయం పుస్తకావిష్కరణలో జ్ఞాపిక అందుకున్న మొగిలి మాల



**పటాన్ చెరు, సెప్టెంబర్ 12, (తెలంగాణ వాణి,)**

శనివారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో, విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి హైదరాబాద్ లో కవి సమ్మేళనం కవిత్వ - కార్యశాల నిర్వహించారు. అందులో పాల్గొని ,కళా రత్న, డాక్టర్ బిక్కీ కృష్ణ ప్రసిద్ధ కవి , భారతీయ సాంస్కృతిక అనువాద ఫౌండేషన్ అధ్యక్షులు వారి చేతుల మీదుగా ప్రబోధ చంద్రోదయం అనే పుస్తకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్న కవి, మొగలి మాల. మొగిలి మాల జిన్నారం మండల పరిధిలోని కొడుకంచి ఉన్నత పాఠశాల లో తెలుగు భాష ఉపాధ్యాయులు గా పని చేస్తున్నారు. జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల పలువురు పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

## ఏచూరి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

### సీపీఎం మండల కార్యదర్శి, తాడూరి రవీందర్




**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):** సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ పిలుపునిచ్చారు. ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మికులు, రైతులు, పేదలు, విద్యార్థులు, యువత హక్కుల కోసం ఏచూరి చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ఆయన రాజీలేని పోరాటం సాగించారని తెలిపారు. మతతత్వ రాజకీయాలను ఓడించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, మండల కమిటి సభ్యులు తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, తడకపల్లి శ్రీనివాస్, నాయకులు సార్ల యాదయ్య, కర్రోళ్ల రాకేష్, మల్కని కనకయ్య, గాంధారి శ్రావణ చారి, నూకల శ్రీనివాస్, పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ధర్వాడ తరలి వెళ్ళిన స్థానిక బ్రాహ్మణులు

**పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 12, (తెలంగాణ వాణి):**

కర్ణాటక లోని ధార్వడ లో హయగ్రీవ స్వామి ఆలయ ప్రాంగణం లో జగద్గురువులు శ్రీ సత్యాత్మ తీర్థ మధ్వ మహా స్వామి వారి 31వ చాతుర్మాస్య దీక్ష వ్రతం గత నెల రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ కార్య క్రమంలో పాలొ నేందుకు పెద్ద శంకరం పేట నుంచి దూప దీప నైవేద్యం (డీడీఎన్) అమలు చేస్తున్న బ్రాహ్మణులు తరలి వెళ్ళారు. లోక కల్యాణం కోసం స్వామి వారి చేతుల మీదుగా ప్రతి రోజు మూల రాముల వారి పూజ, ప్రసాదం, తప్త ముద్ర ధారణ, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. హరి సర్వోత్తమా... వాయు జీవోత్తమా... అని భక్తుల నినాదాల తో ఆలయ ప్రాంగణ క్రిక్కిరిసి పోయింది. తెలంగాణ రాష్ట్ర డీ



డిఎన్ అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్ద శంకరం పేట, నారాయణఖేడ్ కు చెందిన బ్రాహ్మణోత్తములు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. చెరువులను కాపాడుదాం

**కంగ్టి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



వినాయక విగ్రహాల నిమజ్జనంతో చెరువులు, కుంటలు కలుషితం కాకుండా ప్రజలు మట్టి గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు. పీఓపీ విగ్రహాలు, రసాయన రంగులతో నీటి వనరులు కలుషితమై జలచరాలకు, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. స్థానికంగా లభించే మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. మట్టి గణపతి నిమజ్జనం అనంతరం మట్టిని మొక్కలకు వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు. ప్లాస్టిక్ పూలకు బదులు పత్రి, సహజ పూలతో అలంకరణ చేయాలని సూచించారు. భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## గణేష్ ఆగమాన్‌లో పాల్గొన్న పింగిలి రమేష్, పొనగంటి సంపత్



**జమ్మికుంట, సెప్టెంబర్ 12,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**

జమ్మికుంట పట్టణం: గరుడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఆగమాన్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలు భక్తి, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. అనంతరం గరుడ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. యువతతో కలిసి గణేష్ ఆగమాన్ కార్యక్రమంలో పింగిలి రమేష్, పొనగంటి సంపత్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరుడ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు

## రసులాబాద్ గ్రామంలో సిసి రోడ్ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**కొమురవెల్లి సెప్టెంబర్.12( తెలంగాణ వాణి ప్రతినిధి)**

శనివారం రోజున సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో పి ఆర్ ఆర్ ఎస్ ఎన్ సి పది లక్షల తో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం శ్రీకాంత్ పరశురాములు గ్రామ పెద్దలు అబ్దుల్లా యాదయ్య బాలరాజు వెంకటేష్ భానుచందర్ శ్రీనివాస్ మల్లయ్య మైపాల్ రాజు నవీన్ సంతోష్ నర్సింహులు మల్లయ్య గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

## తల్లి మృతితో కుమారుడి బలవన్మరణం

**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మక్తలక్ష్మాపూర్‌కు చెందిన నాగధర బేతమ్మ (45) కుటుంబ కలహాల నేపథ్యంలో హైదరాబాద్‌లో మృతి చెందగా, ఆమె కుమారుడు నాగధర ప్రవీణ్ (19) కొల్లపల్లి సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వరుస విషాద ఘటనలతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగారు. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.



## ఆచరణాత్మక అభ్యాసానికి గీతం పెద్దపీట

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

ఇంజనీరింగ్ విద్యార్థుల్లో పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను పెంపొందించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండు రోజుల ఆచరణాత్మక కార్యశాలను నిర్వహించింది. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఈఈసీఈ విభాగం, ూాచీూ× =ఖీ, కమ్యూనికేషన్ సిస్టమ్స్ సహకారంతో 'అధునాతన మైక్రోకంట్రోలర్లపై మెషిన్ లెర్నింగ్' అంశంపై ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని ుఱఅఎమీూ, సెన్సార్ ఇంటర్‌ఫేసింగ్, డేటా సేకరణ, మోడల్ శిక్షణ, మైక్రోకంట్రోలర్లపై మోడల్ అమలు, రియల్‌టైమ్ ఇన్ఫరెన్స్ వంటి అంశాలపై శిక్షణ పొందారు. విద్యార్థులు ఐదు ప్రాక్టికల్ ప్రాజెక్టులను రూపొందించి అమలు చేశారు. ఎంబెడెడ్ సిస్టమ్స్, ఏఐ, ఎడ్జ్ కంప్యూటింగ్ రంగాల్లో ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ కార్యశాల దోహదపడింది. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల ఈ చొరవను ప్రశంసించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ నిర్వాహకుడు ఎం.నరేష్ కుమార్, సహ నిర్వాహకుడు డాక్టర్ ఎస్.కె. జానీ భాషా ఈ కార్యశాలను సమన్వయం చేశారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**

ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్‌చెరు, జేపీ కాలనీ, ముత్తంగి డివిజన్లలో రూ.4.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్ప్రింగ్‌ఫీల్డ్, దేవ్ ప్రైమ్ విలాస్ కాలనీలలో రక్షిత మంచినీటి సరఫరాను ప్రారంభించారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటిసి శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, ఈఈ సురేష్, డీఈ కృష్ణవేణి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, సందీప్, రామకృష్ణ, అఫ్జల్, అంజాద్, రవి, తదితరులు పాల్గొన్నారు

## సీఆర్‌టీ అకాల మరణం ఆర్థిక సహాయం అందించిన మిగిలిన సిబ్బంది



**పటాన్ చెరు, సెప్టెంబర్ 12, (తెలంగాణ వాణి)**

గత నెలలో లో నారాయణఖేడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పనిచేస్తూ అనారోగ్యం తో అకాల మరణం చెందిన తెలుగు సీ ఆర్ టీ శ్రీమతి సుగుణ కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొన్న తోటి సిబ్బంది తమకు తోచిన ఆర్థిక సహాయం అందించారు. సి ఆర్ టీ స్వప్న, తో పాటు జె ఏ సీ అధ్యక్షులు మధురనేని శేషాద్రి, ఏస్ ఎస్ ఏ సిబ్బంది అందరూ కలసి వారి కుటుంబానికి అండగా ఉండాలనీ బావించి చిరు సహాయం అంద జేశారు. ఎస్ ఎస్ ఏ లో పని చేస్తున్న అన్ని శాఖల, ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారం తో రూపాయలు 86, 340 రూపాయలను జమ చేసి, శనివారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఎస్ ఎస్ ఎస్ అన్ని శాఖల వారికి పేరు పేరునా శేషాద్రి ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



**రాజపేట సెప్టెంబర్: 12(తెలంగాణ వాణి విలేఖరి)**

అనారోగ్యానికి గురైన బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం ను తన నివాసం వనస్థలిపురంలో బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి జానకి రాములు, బి ఆర్ ఎస్ వి నేత మోత్కుపల్లి నవీన్ కుమార్ కలసి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ప్రసాదాన్ని అందజేశారు.

## రైతుల మోటార్లకు మీటర్లు పెడితే బలి చేసినట్టే

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రక్రియను ప్రభుత్వం తెరవెనుక ప్రారంభించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. సారంగపూర్ మండలం రేచపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్ అందించామని, ప్రస్తుతం రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని విమర్శించారు. రైతులకు సాగునీరు, విద్యుత్, ఎరువులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రబీ సీజన్‌లో ఈ సౌకర్యాలు కల్పించలేని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సంస్కార్ విద్యాలయలో హిందీ దివస్ వేడుకలు



**పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 12, (తెలంగాణ వాణి)**

జాతీయ హిందీ దినోత్సవం సెప్టెంబర్ 14 ను పురస్కరించుకొని పెద్ద శంకరం పేట సంస్కార్ విద్యాలయ లో ముందస్తు గా హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. హిందీ మన జాతీయ భాష అని, మన దేశ సంగ్రతకు దోహదమైనదని అంతటి ప్రాముఖ్యత గల భాష మార్కుల కోసం ఒక సబ్జెక్ట్ లాగా కాకుండా మాతృ భాష లాగే నేర్చుకోవాలని ఉపాధ్యాయ బృందం చిన్నారులకు వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులకు హిందీ భాష మీద ఉపన్యాసం, వ్యాస రచన పోటీలు, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు.. హిందీ పాటల పై చిన్నారుల చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ కవితా గౌడ్ హిందీ ఉపాధ్యాయురాళ్లు అనితా, రమ్య శ్రీ తో పాటుగా మిగితా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 22ఏ జాబితాలో భూములున్నాయో తనిఖీ చేసుకోండి

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ భూములు, ఇళ్లు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు 22ఏ అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చిన అనంతరం తాను కూడా పరిశీలించగా తన ఇల్లు సైతం 22ఏ జాబితాలో ఉన్నట్లు గుర్తించానని తెలిపారు. జాబితా నుంచి ఆస్తులను తొలగించేందుకు కొందరు కమిషన్ డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఆస్తుల విషయంలో పారదర్శకత పాటిస్తూ ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబం తమ ఆస్తుల వివరాలను పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు.

## మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
ప్రకృతి హితమే పండుగల పరమార్థమని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) కోరారు. శనివారం గాంధీ థీమ్ పార్క్ సర్కిల్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 600 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈత సరదా ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు బలిగొంది




**ముకుందాపురం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి)**
సెలవు రోజున మిత్రుడిని కలిసేందుకు వచ్చిన ఇద్దరు తొమ్మిదో తరగతి విద్యార్థులు కాలువలో ఈతకు దిగి మృతి చెందిన విషాద ఘటన మునగాల మండలం ముకుందాపురంలో చోటుచేసుకుంది. కోదాడకు చెందిన హరీష్ నాయుడు, గుడిబండకు చెందిన లేకస్వరూప్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌లో ఈతకు దిగి లోతైన నీటిలో గల్లంతయ్యారు. వారితో వచ్చిన అనుదీప్‌ను స్థానికులు సురక్షితంగా బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు సుమారు నాలుగు గంటలపాటు గాలించి ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## నకిరేకల్ లో బీఎ6 ఉచిత ట్రైనింగ్ క్యాంప్



**నకిరేకల్ : సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి).**
నకిరేకల్ మండలంలోని టూ విల్లర్ మెకానిక్ ల అందరికీ నకిరేకల్ వినాయక బంకేట్ హాల్ నందు శనివారం నాడు క్యాస్టల్ ఆయిల్ కంపెనీ వారు మెకానిక్ ల ఉచిత బిఎస్ 6 టూ వీలర్ వాహనాలకు ఉచిత ట్రైనింగ్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ టూ వీలర్ యూనియన్ అధ్యక్షుడు నరసింహచారి, ఉపాధ్యక్షుడు జానకిరాములు , ఆకుల నాగయ్య, లక్ష్మయ్య, పేర్ల సురేష్, నయీమ్, జాల ఉపేందర్, దొడ్డోని సైదులు, చెన్న రవిచంద్ర భువనగిరి ధనుంజయ, గుండా శ్రీనివాస్ రెడ్డి, గద్దగూటి నరేష్ , మరియు తదితర మెకానిక్ యూనియన్ సభ్యులు ట్రైనింగ్ లో పాల్గొని, సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన క్యాస్టల్ కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు.

## చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్‌కు సన్మానం



**నర్సంపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్, టీపీసీసీ సభ్యురాలు పెండెం శ్రీలక్ష్మీరామానంద్‌ను అఖిలభారత, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం బాధ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన పద్మశాలి ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సమ్మేళనంలో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి, సమాజ ఆత్మగౌరవం పెంపొందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎల్ రమణ, ప్రభుత్వ చీఫ్ విప్ బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, వరంగల్ కూడా చైర్మన్ గుండు సుధారాణి, పరకాల మాజీ ఎమ్మెల్యే వర్నాల శ్రీరాములు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ బీసీ కమిషనర్ సభ్యులు రాపోలు జయప్రకాష్, క్రియేటివ్ డైరెక్టర్ కొండ రాజు, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బక్కని అనిత, అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, సిరిసిల్ల డీసీసీ ప్రెసిడెంట్ సంగీతం శ్రీనివాస్, జగిత్యాల డీసీసీ ప్రెసిడెంట్ గంజేంగి నందయ్య, శ్రీశైలం బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథం, రాష్ట్ర మహిళ పద్మశాలి సంఘం అధ్యక్షురాలు రూప రజిని, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా

**చౌటుప్పల్. సెప్టెంబర్ 12(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ శనివారం తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించేందుకు 50కి పైగా ప్రముఖ సంస్థలు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొననున్నాయని, వివిధ రంగాల్లో 3వేల కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయని నిర్వాహకులు తెలిపారు. సంస్థలు, తయారీ రంగం, ఆరోగ్య సేవలు, బ్యాంకింగ్, చిల్లర విక్రయాలు--అమ్మకాలు, మార్కెటింగ్, సమాచార సాంకేతికత, సాఫ్ట్‌వేర్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 27, 2026, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చౌటుప్పల మండలం తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హాజరై నిరుద్యోగ యువతకు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు ఈ ఉద్యోగ మేళా మంచి అవకాశమని ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని ఆయన కోరారు. ఆసరా ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లా కవిత తదితరులు ఉద్యోగ మేళా ఏర్పాట్లలో భాగస్వాములవుతున్నారు.

# పద్మశాలి ప్రజాప్రతినిధులకు సన్మానం



**చౌటుప్పల్ , సెప్టెంబర్ 12(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
హైదరాబాద్ రాజ్ మొహల్లాలో అఖిల భారత పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పద్మశాలి ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పద్మశాలి ప్రజాప్రతినిధులను సంఘం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సమాజ అభివృద్ధి, చేనేత రంగ పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యాభివృద్ధి వంటి అంశాలపై పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మరింత ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని పలువురు నాయకులు వివరించారు. చౌటుప్పల్ నుంచి ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనడం పట్ల పద్మశాలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సమాజ సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పద్మశాలి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విశేష అలంకరణలో కొల్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామివారు

**తెల్లాపూర్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



శనివారం సందర్భంగా కొల్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేష అలంకరణ చేశారు. వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో స్వామివారిని సుందరంగా అలం కరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.

## సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్ నూతన అధ్యక్షుడికి సన్మానం



**తెల్లాపూర్: సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేశ్వర్ రావును ఉస్మాన్ నగర్ మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతగిరిపల్లి చిట్టి ఉమేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానని ఉమేశ్వర్ హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ రవి జోగు, జాయింట్ సెక్రటరీ విఘ్నేశ్వర చారి, అడ్వైజరీ కమిటీ సభ్యులు వెల్లంకి కృష్ణ రావు, బీమాక్ కాలనీ వాసులు వెంకట రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**వనపర్తి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, రిజర్వేషన్లు కొనసాగించాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన సభకు రాష్ట్ర కార్యదర్శి ఈరపాగ గోవిందు అధ్యక్షత వహించారు. దళితులు మతం మారినంత మాత్రాన ఎస్సీ హోదా, రిజర్వేషన్లు కోల్పోయే నిబంధనలను తొలగించాలని వక్తలు కోరారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు--341లో అవసరమైన సవరణలు చేయాలని, కుల వివక్ష కొనసాగుతున్నంతకాలం దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండారి లక్ష్మయ్య, జానజ్వాల, రాజారాం ప్రకాశ్, గంధం నాగరాజు, కొమ్ము చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




**చౌటుప్పల్, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రీ కళాశాల ఆధ్వర్యంలో "శ్రీ గాయత్రీయన్స్ సింఫోనియా--ఫ్రెషర్స్ పార్టీ" శనివారం వీవీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధనకు కష్టపడి చదవాలని ఆయన సూచించారు. కరస్పాండెంట్ భీమిడి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు కెరీర్ గైడెన్స్, మోటివేషన్, స్టడీ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## తెలంగాణలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**నర్సంపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
తెలంగాణలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, పేద విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్తా నాగరాజు విమర్శించారు. శనివారం నర్సంపేటలో ఆయన ప్రకటన విడుదల చేశారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, హాస్టల్ మెస్, కాస్మొటిక్ చార్జీలను రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో ఏళ్లుగా పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయడంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, కేజీబీవీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కల్లెపల్లి రాకేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ మట్టి దందా.. 5 వాహనాలు పట్టివేత



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):**
బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామ శివారులో అనుమతులు లేకుండా మట్టి తవ్వి తరలిస్తున్న ఐదు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. శనివారం అర్ధరాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టిన పోలీసులు ఒక హిటాచీ, నాలుగు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కోసం వాహనాలు, బాధ్యుల వివరాలను ఎంఆంఓకు అందజేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో అక్రమ మట్టి, ఇసుక రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## ఉగ్ర నరసింహునీ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 12 తెలంగాణ వాణి**
హుజూర్ నగర్ పట్టణానికి అతి సమీపాన స్వయంభుగా వెలిసిన స్వామి పడగ రాయి గుట్ట స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆ స్వామి సన్నిధిలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు అంతేకాకుండా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇట్టి అన్నదానం దాత " ఇరిగేషన్ డిపార్ట్మెంట్ " ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం గొప్ప భాగ్యముగా భావిస్తున్నాం అని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ . ప్రతి శుక్రవారం భక్తులు తమ దాతృత్వం చాటుకుంటున్నారు స్వామి వారి సన్నిధికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఎంతో. బాధ్యతతో నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు .ఆలయ కమిటీ వారు ప్రతి శుక్రవారం అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారు అదే విధంగా. భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆ .దేవుని కరుణ కటాక్షాలు మీ మీద ఉండాలని ఆలయ కమిటీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం



**నర్సంపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే. రాధ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. గర్భిణీలు ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎం, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# యూఎస్ ఓపెన్ మహిళల ఫైనల్లో..
# రిబకినా వర్సెస్ సబలెంకా




**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ టెన్నిస్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి ఎలినా రిబకినా ప్రవేశించింది. కోకో గాఫ్‌తో జరిగిన సెమీస్‌లో రిబకినా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఇక శనివారం జరిగే ఫైనల్లో టాప్ సీడ్ అరినా సబలెంకాతో ఆమె తలపడనున్నది. ఫైనల్లో ఇద్దరు టాప్ సీడ్లు పోటీపడడం మ్యాచ్‌లో ఉత్కంఠ రేపనున్నది. 99 వారాల నుంచి సబలెంకా వరల్డ్ నెంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్నది. రెండో ర్యాంక్‌లో ఉన్న కజకిస్థాన్ ప్లేయర్ రిబకినా.. ఫైనల్లో తన సత్తా ప్రదర్శిస్తేనే టాప్ ర్యాంక్ ఆమె సాధ్యమవుతుంది. సబలెంకా వరుసగా మూడోసారి యూఎస్ ఓపెన్ మహిళల టైటిల్‌పై కన్నేసింది. హ్యాట్రిక్‌పై కన్నేసిన సబలెంకా సెమీస్‌లో 7-5 6-2 స్కోరుతో అమెరికన్ ప్లేయర్ జెస్సికా పెగులాపై గెలుపొందింది. మరో వైపు రిబకినా సెమీస్‌లో 3-6 6-4 6-4 స్కోరుతో గాఫ్‌పై విజయం సాధించింది. అయితే ఇద్దరు టాప్ సీడ్లు ఫైనల్లోకి ప్రవేశించడం ఆసక్తి పెంచుతోంది. 2013 తర్వాత యూఎస్ ఓపెన్ ఫైనల్లో ఇద్దరు టాప్ సీడ్లు పోటీపడడం మొదటిసారి అవుతంది. 2013లో సెరీనా విలియమ్స్, విక్టోరియా అజరెంకా ఫైనల్లో తలపడ్డారు.



# క్రికెట్ ప్రపంచం మెచ్చిన జోడీ..

### ఆటే కాదు వీరి బంధమూ హిట్టే..!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు చాలామందిని చూసే ఉంటాం. కొందరు సొగసైన బ్యాటింగ్‌తో చెరగని ముద్ర వేస్తే.. మరొకొందరు సంచలన బౌలింగ్‌తో రికార్డులు నెలకొల్పారు. అంతర్జాతీయంగా వ్యక్తిగత ఘనతల్ని పక్కనపెడితే.. జోడీగా హిట్టైన వారు మాత్రం కొందరే. ఓపెనర్‌గా, ఆపద్భాదంవుల మాదిరిగా గెలిపించిన ఆటగాళ్లు చాలా తక్కువ. ఇక బంతితో నిప్పులు చెరిగి, బంతిని గింగిరాలు తిప్పిన బౌలింగ్ ద్వయంను వేళ్ల మీద లెక్కించొచ్చు. లెజెండరీ ఆటగాళ్లు సౌరవ్ గంగూలీ, సచిన్ టెండూల్కర్ నుంచి.. ఈతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ వరకూ నమ్మదగిన వారుగా నీరాజనాలు అందుకున్న జోడీలున్నాయి. వీరిలో కొందరు టెస్టుల్లో తమ ప్రతాపం చూపిస్తే.. మిగతావారు వన్డేల్లో తమ తడాఖా చూపించారు.

భారత క్రికెట్‌లో కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నారు గంగూలీ, సచిన్ ద్వయం. ఒకరు కళాత్మక కవర్ డ్రైవ్స్‌తో అలరించగా.. మరొకరు సిక్సర్లతో హోరెత్తించారు. 1996లో దక్షిణాఫ్రికాపై టైటాన్ కప్‌లో తొలిసారి ఓపెనింగ్ చేసిన సచిన్ -- గంగూలీ ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడారు.

ధనాధన్ ఆటతో ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలో పడేసిన దాదా, మాస్టర్ బ్లాస్టర్ పలు విజయాల్లో భాగమయ్యారు. ముఖ్యంగా వన్డేల్లో ఈ జోడీ సూపర్ హిట్టైంది. ఒక మ్యాచ్‌లో వీరిద్దరి అత్యధిక భాగస్వామ్యం 258 పరుగులు. కెన్యాపై 2001 అక్టోబర్ 24న సచిన్ (146), గంగూలీ (111) శతకాలతో కదం తొక్కారు. మొత్తా 50 ఓవర్ల ఫార్మాట్‌లో 176 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన ఈ జోడీ 8,227 రన్స్ రాబట్టింది

మెక్ గ్రాత్ -- షేన్ వార్న్ : ఆస్ట్రేలియా దిగ్గజాలైన మెక్‌గ్రాత్, దివంగత షేన్ వార్న్ జోడీ అంటే ఒకప్పుడు బ్యాటర్లు హడలెత్తిపోయేవారు. ముఖ్యంగా టెస్టుల్లో వీరిద్దరూ అసీస్‌ను గెలిపించిన సందర్భాలు అనేకం. ఆరడుగులుండే మెక్‌గ్రాత్ బుల్లెట్ బంతులతో భయపెట్టి వికెట్లు తీసేవాడు. మిస్టరీ బౌలింగ్‌తో వార్న్ ప్రత్యర్థిని చుట్టేసేవాడు. ఆసీస్ బౌలింగ్ దళంలో విజయవంతమైన వీరు 104 టెస్టుల్లో కలిసి బరిలోకి దిగారు. కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో మెక్‌గ్రాత్.. అంతుచిక్కని లెగ్ స్పిన్‌తో వార్న్ సంయుక్తంగా 1,001 వికెట్లు తీశారు. అందుకే వీళ్లు ప్రపంచం మెచ్చిన బౌలింగ్ ద్వయంగా పేరొందారు.

## కౌంటీ క్రికెట్‌లో
# కుల్దీప్ యాదవ్ మాయ..



### ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లతో గంభీర్‌కు గట్టి సందేశం
### ఇంగ్లండ్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన కుల్దీప్
### యార్క్‌షైర్ తరపున ఆడుతూ ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు పడగొట్టిన వైనం
### బ్యాటింగ్‌లోనూ కీలకమైన 36 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచిన స్పిన్నర్
### ఈ ప్రదర్శన టీమిండియా యాజమాన్యానికి, కోచ్ గంభీర్‌కు గట్టి సందేశం
### భారత, ఇంగ్లండ్ పిచ్‌ల మధ్య ఉన్న తేడాను వివరించిన కుల్దీప్

**న్యూఢిల్లీ:** టీమిండియాలో చోటు కోసం ఎదురుచూస్తున్న స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, ఇంగ్లండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. యార్క్‌షైర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ చైనామన్ బౌలర్, ఎసెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 10 వికెట్లు పడగొట్టి తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ రాణించి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. నిలకడగా అవకాశాలు దక్కని ప్రస్తుత తరుణంలో ఈ ప్రదర్శన టీమిండియా యాజమాన్యానికి, ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు గట్టి సందేశం పంపినట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

#### ఒకే మ్యాచ్‌లో 10 వికెట్ల ప్రదర్శన

ఎసెక్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో యార్క్‌షైర్ తరఫున బరిలోకి దిగిన కుల్దీప్ యాదవ్ ఆద్యంతం ఆధిపత్యం చెలాయించాడు.




# బిజినెస్ Business

# ఫోల్డబుల్ మార్కెట్‌లోకి యాపిల్..

### 'ఐఫోన్ డ్యుయో' వెనుక అసలు వ్యూహం ఇదే!
### 'ఐఫోన్ డ్యుయో' పేరుతో ఫోల్డబుల్ ఫోన్ మార్కెట్‌లోకి యాపిల్ ఎంట్రీ
### భారత్‌లో సుమారు రూ. 2,99,900 ప్రారంభ ధర
### స్తబ్దుగా ఉన్న ప్రీమియం మార్కెట్‌లో కొత్తదనం కోసమే ఈ అడుగు
### బ్రాండ్ ఇమేజ్‌తో అమ్మకాలు పెంచుకోవాలని యాపిల్ వ్యూహం
### విశ్లేషకుల నుంచి మిశ్రమ స్పందన.. భవిష్యత్తుపై ఆసక్తి



**న్యూఢిల్లీ:** టెక్నాలజీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్త సంచలనాలు సృష్టించే యాపిల్, ఎట్టకేలకు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. 'ఐఫోన్ డ్యుయో' పేరుతో తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్‌ను విడుదల చేసింది. తొలి ఐఫోన్ వచ్చిన తర్వాత డిజైన్ పరంగా ఇదే అతిపెద్ద మార్పుగా టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. భారత్‌లో దీని ప్రారంభ ధర సుమారు రూ. 2,99,900గా ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, ఇంత భారీ ధరతో, ఇప్పటికే పరిమితంగా ఉన్న ఫోల్డబుల్ మార్కెట్‌లోకి ప్రవేశించడం వెనుక యాపిల్ పక్కా వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

#### కొత్తదనం కోసమే ఈ అడుగు

ప్రస్తుతం ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఒకరకమైన స్తబ్దతను ఎదుర్కొంటోంది. దాదాపు అన్ని కంపెనీల ఫోన్లు ఒకేరకమైన దీర్ఘచతురస్రాకార డిజైన్‌తో వస్తున్నాయి. కేవలం చిన్న చిన్న హార్డ్‌వేర్ మార్పులు చూపిస్తూ ప్రతి ఏటా ధరలు పెంచడాన్ని వినియోగదారులు అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో ఫోల్డబుల్ డిజైన్ ఒక కొత్తదనాన్ని, ప్రత్యేకతను అందిస్తుంది.

మార్కెట్ రీసెర్చ్ సంస్థ ఐడీసీ విశ్లేషకురాలు నబీలా పోపల్ ఈ పరిణామంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇది లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్‌ల వంటిది. ఇక్కడ ఫంక్షన్ల కంటే ప్రత్యేకత, హోదాకే ఎక్కువ విలువ ఉంటుంది. ఫోల్డబుల్ ఫోన్లు అలాంటి ఒక స్టేటస్ సింబల్‌గా మారుతున్నాయి" అని ఆమె వివరించారు.

#### ధర పెరుగుదలకు కారణాలు.. మార్కెట్ అంచనాలు

'ఐఫోన్ డ్యుయో' తెరిచినప్పుడు దాని డిస్‌ప్లే సుమారు 7.6 అంగుళాల వరకు విస్తరిస్తుంది. ఇది సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూడటానికి, మల్టీ టాస్కింగ్ చేయడానికి ఒక చిన్న టాబ్లెట్‌లా ఉపయోగపడుతుంది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పెరుగుతున్న డిమాండ్ కారణంగా మెమరీ చిప్‌ల కొరత ఏర్పడింది. ఇది ఎలక్ట్రానిక్ పరికరాల విడిభాగాల ధరలను పెంచింది. ఈ పెరిగిన వ్యయాన్ని సరిచేయడానికి, కొత్త డిజైన్ అనేది ఒక బలమైన కారణంగా నిలుస్తుంది.

ఐడీసీ అంచనాల ప్రకారం.. 'ఐఫోన్ డ్యుయో' రాకతో ప్రపంచవ్యాప్తంగా ఫోల్డబుల్ ఫోన్ల అమ్మకాలు 12% పెరిగి, మొత్తం 2.29 కోట్ల యూనిట్లకు చేరవచ్చు. అయితే, కొంతమంది విశ్లేషకులు దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో నిలువుగా కంటెంట్ చూసేందుకే ఎక్కువ మంది అలవాటు పడ్డారని, ఫోల్డబుల్ స్క్రీన్ అనుభవం వారికి ఎంతవరకు నచ్చుతుందనేది వేచిచూడాలని వారు అంటున్నారు. ఏదేమైనా యాపిల్‌కు ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్, మార్కెటింగ్ వ్యూహాలతో ఇంతటి భారీ ధరను సైతం అధిగమించి, వినియోగదారులలో ఆసక్తిని రేకెత్తించగలదు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### ఐటీ, బ్యాంకింగ్ షేర్లతో కొంత ఊరట
### 120 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
### 79 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ
### ఐటీ, బ్యాంకింగ్ షేర్లతో సూచీలకు ఊరట
### మెటల్, రియల్టీ రంగాలపై అమ్మకాల ఒత్తిడి
### పెరిగిన ముడి చమురు ధరలు, బాండ్ ఈల్డ్స్



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారిన సూచీలు చివర్లో కొంత కోలుకున్నాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను కనిష్ఠాల నుంచి కొంత వరకు గట్టెక్కించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి.

సెన్సెక్స్ 120.83 పాయింట్లు నష్టపోయి 74,781.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 79.70 పాయింట్లు తగ్గి 23,398.10 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముందున్నాయి.

మరోవైపు పలు కీలక రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.26 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.58 శాతం నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే మెటల్, రియల్టీ సూచీలు ఎక్కువగా నష్టపోయాయి. ప్రైవేట్ బ్యాంక్, ఐటీ సూచీలు మాత్రం లాభాల్లో కొనసాగి ప్రధాన సూచీలకు కొంత అండగా నిలిచాయి. ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, భౌగోళిక ఉద్రిక్తతలు మార్కెట్లలో ఒడుదొడుకులను పెంచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే దేశీయ ఆర్థిక పరిస్థితులు బలంగా ఉండటం, సంస్థాగత పెట్టుబడులు కొనసాగుతుండటం వల్ల దిగువ స్థాయుల్లో కొనుగోళ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

అమెరికాలో ఉత్పత్తిదారుల ద్రవ్యోల్బణం పెరగడం, ఆర్థిక గణాంకాలు బలంగా ఉండటంతో వడ్డీ రేట్ల విషయంలో కఠిన వైఖరి కొనసాగొచ్చన్న అంచనాలు పెరిగాయి. దీంతో బాండ్ ఈల్డ్స్ పెరిగి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణకు మరింత ఊతమిచ్చాయి.

# భారత్‌కు బ్రిక్స్ సవాల్..




### రూ. 21.57 లక్షల కోట్లకు చేరిన వాణిజ్య లోటు!
### బ్రిక్స్ దేశాలతో భారీగా పెరిగిన భారత వాణిజ్య లోటు
### 226 బిలియన్ డాలర్ల లోటుతో ఆందోళన.. పరిష్కారంపై భారత్ దృష్టి
### చైనా, రష్యాల నుంచే అధికంగా వాణిజ్య లోటు నమోదు
### భారత ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించాలని డిమాండ్
### ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో అవకాశాలపై ప్రధానంగా చర్చ

**న్యూఢిల్లీ:** భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో కూటమితో దేశానికి నానాటికీ పెరుగుతున్న వాణిజ్య లోటు అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. బ్రిక్స్ దేశాలతో (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) భారత్ వాణిజ్య లోటు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 226.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 21.57 లక్షల కోట్లు)కు చేరడం ఆందోళన కలిగిస్తోంది. గత ఐదేళ్లలో బ్రిక్స్ దేశాలతో భారత్ మొత్తం వాణిజ్యం రెట్టింపై సుమారు 417.5 బిలియన్ డాలర్లకు చేరినప్పటికీ, లోటు కూడా అదే స్థాయిలో పెరగడం గమనార్హం.

గణాంకాలను పరిశీలిస్తే.. గత ఐదేళ్లలో బ్రిక్స్ దేశాలకు భారత్ ఎగుమతులు 48.8% వృద్ధితో 95.7 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, ఇదే సమయంలో దిగుమతులు ఏకంగా 131.8% పెరిగి 321.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ప్రస్తుతం భారతదేశ మొత్తం దిగుమతుల్లో 40% బ్రిక్స్ దేశాల నుంచే వస్తుండగా, మన ఎగుమతుల్లో కేవలం 22% మాత్రమే ఆ దేశాలకు వెళ్తున్నాయి.

ఈ భారీ వాణిజ్య లోటుకు ప్రధానంగా చైనా, రష్యాలే కారణమవుతున్నాయి. మొత్తం లోటులో దాదాపు సగం చైనా నుంచే ఉండగా.. యంత్ర పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక ముడిసరుకుల దిగుమతులే అధికంగా ఉన్నాయి. మరోవైపు రష్యా నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ముడి చమురు భారత్ ఇంధన భద్రతకు మేలు చేస్తున్నప్పటికీ, వాణిజ్య లోటును గణనీయంగా పెంచుతోంది.

ఈ వాణిజ్య అసమతుల్యతను కేవలం ప్రతికూల అంశంగా చూడలేమని, ఇది నిర్మాణాత్మక లోపాన్ని సూచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బ్రిక్స్ దేశాలకు భారత్ ఒక ముఖ్యమైన కొనుగోలు మార్కెట్‌గా మారింది కానీ, ఆ దేశాలకు కీలక సరఫరాదారుగా మాత్రం మారలేకపోయింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ ఛైర్మన్‌షిప్ హోదాను భారత్ ఒక అవకాశంగా వినియోగించుకుంటోంది. తమ ఉత్పత్తులకు ఇతర సభ్య దేశాల మార్కెట్లలో సమాన, సులభతర అవకాశాలు కల్పించాలని గట్టిగా పట్టుబడుతోంది.

ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ వస్తువులు, ఆటోమొబైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, రసాయనాలు, డిజిటల్ సేవల వంటి రంగాల్లో ఉన్న టారిఫ్ యేతర అడ్డంకులను తొలగించాలని భారత్ కోరుతోంది. వేగవంతమైన కస్టమ్స్ క్లియరెన్స్, ప్రమాణాల పరస్పర గుర్తింపు వంటి అంశాలపై రంగాల వారీగా చర్చలు జరపాలని ప్రతిపాదిస్తోంది.

## భారతీరాజా
# చివరి సినిమా 'పులవర్'..



తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన దిగ్గజ దర్శకుడు, నటుడు భారతీరాజా చివరిసారిగా నటించిన చిత్రానికి ఎట్టకేలకు టైటిల్ ఖరారైంది. 'పులవర్' అనే పేరుతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. తాజాగా చిత్రబృందం ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయడంతో భారతీరాజా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. సుమారు ఒక నిమిషం 8 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్‌లో భారతీరాజా చాలా భిన్నమైన పాత్రలో కనిపించారు. పోలీస్ స్టేషన్‌లోని ఓ గదిలో బనియన్ ధరించి ఉన్న ఆయన.. ఓ హత్య కేసుకు సంబంధించి నలుగురిని విచారిస్తున్నట్లు టీజర్‌లో చూపించారు.

ఆయన మాటల్లో గంభీరత, విచారణ చేసే తీరు సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉన్నాయి. అయితే ఈ పాత్రలో మరో ఆసక్తికరమైన కోణం కూడా కనిపిస్తుంది. హత్య కేసు విచారణ సాగుతున్న సమయంలోనే భారతీరాజా క్యారమ్, టేబుల్ టెన్నిస్ ఆడుతూ కనిపించడం టీజర్‌లో ప్రత్యేకంగా నిలిచింది. టీజర్‌లో కథకు సంబంధించిన వివరాలను పూర్తిగా వెల్లడించకపోయినా.. భారతీరాజా పాత్ర చుట్టూ కథ తిరుగుతుందనే ఆసక్తిని మాత్రం కలిగిస్తోంది. ముఖ్యంగా ఆయన చివరిగా నటించిన సినిమా కావడంతో అభిమానుల్లో ఈ చిత్రంపై సహజంగానే అంచనాలు పెరుగుతున్నాయి. భారతీరాజా కేవలం దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గ్రామీణ నేపథ్య కథలు, సహజమైన పాత్రలు, బలమైన భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించిన ఆయన తమిళ సినిమాకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చారు.

తన దర్శకత్వంతో ఎన్నో తరాల ప్రేక్షకులను ప్రభావితం చేసిన భారతీరాజా.. అనంతరం నటుడిగానూ పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. 'పులవర్' ఆయన నటించిన చివరి చిత్రంగా నిలవడంతో ఈ సినిమాకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ చిత్రానికి మురుగయ్య కథను అందించడంతో పాటు దర్శకత్వం వహించారు. భారతీరాజాతో పాటు రాచెల్ రెబాకా, హలో కందస్వామి, రవిచంద్రన్, వెట్రివేల్ రాజా, భూపాలం సెంథిల్ తదితరులు ఇందులో నటించారు. సూపర్ టాకీస్, వైట్సెట్స్ ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. టీజర్‌లో కనిపించిన అంశాలను బట్టి చూస్తే హత్య కేసు, విచారణ, అనుమానితుల చుట్టూ కథనం సాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే అసలు కథ, భారతీరాజా పాత్ర ఏంటి అనే విషయాలను చిత్రబృందం పూర్తిగా గోప్యంగా ఉంచింది.కాగా, భారతీరాజా జూన్ 10న కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన మరణంతో తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ఇప్పుడు ఆయన చివరిసారిగా నటించిన 'పులవర్' చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.దీంతో భారతీరాజాను చివరిసారిగా వెండితెరపై చూసే అవకాశం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సంయుక్త మీనన్ బర్త్ డే
# టీజర్ విడుదల..
### వీరనారి అవతారం లుక్‌కు ఫిదా అవుతున్న ఫ్యాన్స్!



నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుని ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ రోజు సంయుక్త మీనన్ బర్త్ డే సందర్భంగా 40 సెకన్ల టీజర్ విడుదల చేశారు. ఇందులో వీరనారి పాత్రలో సంయుక్త కనిపించిన తీరు, కత్తి యుద్ధాలు చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

ఇప్పటివరకు గ్లామర్, ఎమోషనల్ పాత్రల్లో కనిపించిన సంయుక్త.. 'స్వయంభు'లో మాత్రం పూర్తి భిన్నమైన అవతారంలో కనిపించబోతున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. 'స్వయంభు' కథ చారిత్రక నేపథ్యంలో సాగనున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతోంది. రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజలను కాపాడేందుకు జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలతో సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సంయుక్త పోషిస్తున్న పాత్రకు కూడా కథలో కీలకం కానుంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న ఆమె సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరనారి గెటప్‌లో సంయుక్త లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.

మరో హీరోయిన్ నభా నటేశ్ కూడా ఈ సినిమాలో యువరాణి పాత్రలో కనిపించనుంది. ఆ మధ్య విడుదలైన టీజర్‌లో ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా రూపొందించిన సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ కూడా తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. చారిత్రక నేపథ్యానికి భారీ యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి సినిమాను రూపొందించినట్లు కనిపిస్తోంది.




# ఇంటెన్స్ లవ్ స్టోరీ, పీరియడ్ ఫిలింస్ చేయాలని ఉంది

రకుల్ ప్రీత్ సింగ్

**విభిన్న పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న రకుల్**

**పీరియడ్ డ్రామాలు, హర్రర్ జోనర్‌లలో ఇప్పటి వరకు భాగం కాలేదన్న రకుల్**

**పెద్ద బ్యానర్ కంటే మంచి పాత్రే తనకు ముఖ్యమని వెల్లడి**

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'..
# సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్!



ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితాధారంగా తెరకెక్కిన సంచలన హిందీ భక్తిరస చిత్రం 'హనుమాన్ అంశ్' ఇప్పుడు అధికారికంగా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా కేవలం రూ.2 కోట్ల చిన్న బడ్జెట్‌తో విడుదలై, బాక్సాఫీస్ వద్ద వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి.

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రాన్ని తెలుగులో సమర్పిస్తుండగా, ఫార్చున్ ఫోర్ సినిమాస్ సంస్థ తెలుగు థియేట్రికల్ విడుదలను చేపట్టింది. విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శోభినావ్ సత్య, విహాన్ శెడ్గే ప్రధాన పాత్రల్లో నటించారు. నీమ్ కరోలి బాబా భక్తుల భావోద్వేగాలను, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా ఎంతగానో ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 18న అత్యంత భారీ స్థాయిలో తెలుగు తెరపైకి రానుంది

## వెంకీ - త్రివిక్రమ్
# మూవీ అప్‌డేట్..
### నేడు 'ఆదర్శ కుటుంబం' టీజర్!



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47 /శాఖ 47) సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ సోషల్ మీడియాలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.కొత్త సినిమాలు చూడండి

ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. "నువ్వు నాకు నచ్చావ్", "మల్లీశ్వరి" వంటి క్లాసిక్ ఫ్యామిలీ హిట్స్ అందించిన త్రివిక్రమ్ మాటలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ విపరీతమైన క్రేజ్ ఉంది.

# 'ది ప్యారడైజ్' సరికొత్త ప్రయోగం..
### ట్రైలర్ లేకుండానే థియేటర్లలోకి నాని సినిమా?

**టాలీవుడ్** నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' సినిమాపై ప్రస్తుతం సోషల్ మీడియాలో క్రేజీ వార్త చక్కర్లు కొడుతుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబోలో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలున్నాయి. అయితే, సినిమాలోని సస్పెన్స్‌ను మెయింటైన్ చేయడానికి మరియు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచడానికి మేకర్స్ ట్రైలర్ లేకుండానే సినిమాను నేరుగా థియేటర్లలోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.కొత్త సినిమాలు చూడండి




అయితే ఈ ప్రచారంపై చిత్ర యూనిట్, మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ మరియు ఇతర అప్‌డేట్స్ విషయంలో ఎలాంటి ప్రయోగాలు చేస్తున్నారనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు, ఈ సినిమా తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటోంది. ఇప్పటికే విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్ మరియు 'ఆయా షేర్', 'ఎషనాగుల' లాంటి సాంగ్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com